క్లుప్తంగా

వైభవంగా మురుగులమ్మ జాతర



మురుగులమ్మ వారు

అంబాజీపేట: ఇరుసుమండలో వేంచేసియున్న మురుగులమ్మ అమ్మవారి జాతరను సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గరగ నృత్యాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మంగళవారం అమ్మవారి తీర్థం నిర్వహించనున్నామన్నారు.

లక్ష్మీనృసింహునికి పీఠాధిపతి పూజలు

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో సోమవారం నైమిశారణ్య పీఠాధిపతి, హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు బాలబ్రహ్మానంద సరస్వతి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆయనకు ఆలయంలో అసిస్టెంట్ వి.సత్యనారాయణ దేవస్థానం తరపున సత్కారం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతి నారసింహ యోగ రహస్య దేవతాతత్వం గురించి ప్రవచనం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ పి.విజయసారథి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంత్యుత్సవాల పోస్టర్ విడుదల

మలికిపురం: ఈ నెల 12వ తేదీ నుంచి జరిగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను మలికిపురం పూలే-అంబేడ్కర్ భవనంలో సోమవారం రాజోలు తాలూకా ఎస్సీ సంక్షేమ సంఘ నాయకులు విడుదల చేశారు. 12న మలికిపురం డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో భారీ ఎత్తున జరిగే అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా శాంతి



అంబాజీపేట: ముక్కామల పీహెచ్‌సీ వైద్యాధికారిగా ఏఎల్ శాంతి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. న్యూ అపాయింట్‌మెంట్‌తో స్థానిక పీహెచ్‌సీకి వైద్యురాలిగా ఉన్నతాధికారులు నియమించారన్నారు. తన పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తానన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన జీవీ గీతాంజలి అయినవిల్లి మండలం వీరవల్లిపాలేనికి, ఎ.ఇంద్రావతి అల్లవరం మండలం బెండమూర్లంకకు బదిలీపై వెళ్లారు.

రాజోలు ఎస్సైగా పృథ్వీ



ఎస్సై పృథ్వీ

రాజోలు: రాజోలు ఎస్సైగా జి.పృథ్వీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఇంతవరకు ఎస్సైగా విధులు నిర్వహించిన కృష్ణమాచారి డీసీఆర్‌బీకి వెళ్లగా ఆయన స్థానంలో పృథ్వీ వచ్చారు. అలాగే అదనపు ఎస్సైగా కేఎస్‌వీ సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై పృథ్వీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, పొదలాడ వైఎస్సార్ సీపీ నాయకులు కంబాల చంద్రరావు తదితరులు ఎస్సై పృథ్వీ, అడిషనల్ ఎస్సై ప్రసాద్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ సహపంక్తి భోజనం

మలికిపురం: మండలంలోని కేశనపల్లి అరుంధతీ పేటలో సోమవారం బీజేపీ నాయకులు సహపంక్తి భోజనం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పిలుపుతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అడబాల సత్యనారాయణ, అడబాల రాంబాబు, వెంకన్నబాబు, సుంకర రఘునాథ్, కుంచే పెరుమాళ్ళు, ఏసుబాబు, పలివెల సంపదరావు తదితరులు పాల్గొన్నారు.

చార్జీల పెంపును నిరసిస్తూ ధర్నా

మామిడికుదురు: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. నగరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణం తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో ఆపార్టీ నేతలు పాల్గొన్నారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: నిరుపేదలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీవీ సత్యనారాయణ తదితరులు అన్నారు. అంబాజీపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆ పార్టీ నాయకులు దంతులూరి శ్రీనురాజు, గుడాల ఫణిల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సోమవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వడదెబ్బ.. జరభద్రం..

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- చికిత్స తీసుకోకుంటే ప్రాణాంతకమే
- ద్రవ పదార్థాలకు అధిక ప్రాధాన్యం

ఆలమూరు: వేసవి కావడంతో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ వేడిగాలుల ప్రభావం వల్ల సంభవించే వడదెబ్బ (హీట్ స్ట్రోక్), శరీరంలో లవణాలు కోల్పోవడం (డీహైడ్రేషన్)తో కలిగే దుష్పరిణామాలు వల్ల ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుంది. వేడి వాతావరణంలో సంచరించేటప్పుడు అధిక ఉష్ణోగ్రత ముక్కు, కళ్ల ద్వారా శరీరంలోకి చేరతాయి. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత 106 డిగ్రీల వరకూ అమాంతంగా పెరిగిపోయే అవకాశం ఉంటుంది. చర్మం పొడిబారిపోయి ముట్టుకుంటే కాలిపోయే పరిస్థితి నెలకొంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో శరీరంలోని ప్రాథమిక అంతర్గత అవయవాలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల వడదెబ్బ సంభవిస్తుంది. అదే సమయంలో నీరు, రక్త పరిమాణం తగ్గిపోవడం వల్ల రక్తపోటు కూడా సంభవించే ప్రమాదముంది. ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగకపోయినా, రోగ నిరోధకశక్తి సరైన మోతాదులో లేని వారు ఎక్కువగా ఈ వడదెబ్బకు గురవుతారని వైద్యులు చెబుతున్నారు. వేసవిలో వడదెబ్బకు గురైన వ్యక్తికి సత్వరమే ప్రాథమిక చికిత్సను తీసుకుని తగిన జాగ్రత్తలు, నివారణ చర్యలు తీసుకుంటే ప్రాణ ప్రాయం నుంచి తప్పించుకోవచ్చని వైద్యారోగ్యశాఖ విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది.



పెదపళ్ల పీహెచ్‌సీలో వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న ఎడిషనల్ డీఎంహెచ్‌ఓ సుమలత

వడదెబ్బ లక్షణాలు

- శరీర ఉష్ణోగ్రత అమాంతంగా పెరిగిపోవడం
- చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం
- పాక్షికంగా ఫిట్స్ రావడం లేక అపస్మారక స్థితికి చేరుకోవడం
- మగత నిద్ర రావడం, కలవరింతలు పలకడం
- పెదవులు ఎండిపోయి నోరు పిడచ కట్టుకుపోవడం

వేసవిలో చేయాల్సినవి

- రోజుకు కనీసం 15 గ్లాసుల నీరు తాగాలి. భోజనం మితంగా చేయాలి.
- పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తరచూ తాగడం
- లేతరంగు కలిగిన తేలికగా ఉండే కాటన్, లినెన్ దుస్తులు ధరించాలి.
- పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి
- ఎండ అధికంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీ ధరించాలి
- ఇంట్లో కిటికీలు తెరచి గదిలోకి గాలి వచ్చి చల్లబడే విధంగా సీలింగ్ ఫ్యాన్ వేసుకోవాలి

ప్రథమ చికిత్స ఈ విధంగా చేయాలి



వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి గాలి తగిలే విధంగా చేయాలి. శరీరం సాధారణ స్థాయి ఉష్ణోగ్రత వరకూ వచ్చే వరకూ మెత్తటి తడి గుడ్డతో తుడవాలి. ఉప్పు కలిగిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ కాని ఓఆర్ఎస్‌ను తాగించాలి. అపస్మారక స్థితికి వెళ్లిన రోగితో నీరు తాగించకూడదు. వీలైనంత త్వరగా ప్రాథమిక చికిత్స అందే విధంగా చూడాలి.

– పి.భవానీశంకర్, పీహెచ్‌సీ వైద్యాధికారి, పెదపళ్ల

విస్తృత ప్రచారం చేస్తున్నాం



వేసవికాలం దృష్ట్యా సంభవించే వడదెబ్బ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆరోగ్య, ఆశ సిబ్బంది చేత గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నాం. ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాం. ఓఆర్ఎస్ ద్రావణాన్ని అన్ని గ్రామ సచివాలయ పరిధిలో అందుబాటులో ఉంచుతున్నాం.

– ఏవీవీ రాజా, హెల్త్ ఎడ్యుకేటర్, పీహెచ్‌సీ, పెదపళ్ల

గడపగడపకు వెళుతూ.. సమస్యలు పరిష్కరిస్తూ..

- పెనికేరు, నేదునూరుల్లో గడప గడపకూ..
- పాల్గొన్న ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు

ఆలమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజలు లేవనెత్తిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి సీఎం జగన్ తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తూ మండలంలోని పెనికేరులో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి గడప గడపకూ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జుత్తుక శ్రీనివాసు, సర్పంచ్ వనుం చిన్నావతి, ఉప సర్పంచ్ మోరంపూడి మధు, ఎంపీటీసీ యనమదల స్వాతి ఆధ్వర్యాన సోమవారం గడపగడపకూ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు దాదాపు 98.5 శాతం అమలు చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గడచిన



పెనికేరులో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

మూడేళ్లలో నవరత్నాలతో పాటు అదనంగా ప్రవేశ పెట్టిన 23 సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి రూ.14.14 కోట్లు అందించినట్లు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పేర్కొన్నారు. అలాగే ప్రతి నెలా 413 మంది పింఛన్ దారులకు రూ.11.26 లక్షలను అందజేస్తున్నామన్నారు. పార్టీ రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు నెక్కంటి వెంకట్రాయుడు, మోటుపల్లి వెంకన్న, ఎంఏఏసీ అధ్యక్షుడు యనమదల నాగేశ్వరరావు, వైస్



నేదునూరులో గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని, సర్పంచ్‌లు నేలపూడి లావణ్య, పెంటపాటి శ్యామల, కందిబొట్ల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

జగన్ సారథ్యంలో సంక్షేమ పాలన

అయినవిల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అమలు చేస్తున్నారని, ప్రజలంతా సీఎం జగన్‌కు సంపూర్ణ మద్దతునిస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. సోమవారం అయినవిల్లి మండలం నేదునూరులో జోగివారిపాలెం, గౌతమ్‌నగర్, హనుమాన్‌తోకలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా? అని ఆరా తీశారు. మహిళలు అడుగడుగునా ఎమ్మెల్యే చిట్టిబాబుకు హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామంలో డ్రెయిన్లు, రహదారులు నిర్మించాలన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణం సాగిస్తుందన్నారు. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ప్రజలకు సంక్షేమ పథకాలు ఆగవన్నారు. ఇచ్చిన మాటకు సీఎం జగన్ కట్టుబడి ఉంటారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చూడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, గుత్తుల నాగబాబు, వారలక్ష్మీనరసింహరామ్, పులిదిండి ప్రభాకర్, మొగలి పోతురాజు, జోగి బాబ్జి, కామన కృష్ణమూర్తి, గుత్తుల శ్రీను, పేరిచర్ల రఘురాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారుతో అందరికీ మేలు

ఆలమూరు: రైతుబజారు ఏర్పాటుతో కూరగాయల రైతులకు లాభసాటిగాను, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు లభించడంలోనూ మేలు జరుగుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరులోని బస్టాండు సెంటర్‌లో ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ తమ్మన సుబ్బలక్ష్మి, పార్టీ రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యాన సుమారు రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన రైతు బజారును ఆయన సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ నేలపూడి లావణ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు గ్రామాల్లో రైతుబజార్లు ఏర్పాటు చేసి కూరగాయల రైతులకు ప్రయోజనం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం రైతు బజారులో ఏర్పాటు చేసిన పది దుకాణాలను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే స్థానిక యర్ర కాలనీలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. స్థానిక



ఆలమూరులో రైతుబజారు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

ఏఎంసీ పర్యవేక్షణలో నిర్వహించే ఈ రైతు బజార్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ వి. దుర్గాభవాని, మాజీ ఎంపీపీ టి.రాంబాబు, ఉప సర్పంచ్ చల్లా సీతామహాలక్ష్మి, గ్రామకమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, ఆలయ కమిటీ చైర్మన్ వనుం సూరిబాబు, ఏఎంసీ కార్యదర్శి గెద్దాడ శెట్టి పాల్గొన్నారు.

నిరుపేదలకు తోడుగా సత్యసాయి సేవా సంస్థ

మామిడికుదురు: శ్రీసత్యసాయి సేవా సంస్థ నిరుపేదలకు తోడుగా నిలుస్తోందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు పేర్కొన్నారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో గోదావరి వరద బాధితుల కోసం నిర్మించిన గృహాలను లక్ష్మణరావు సోమవారం ప్రారంభించారు. పెదపట్నంలంకలో రెండు, పాశర్లపూడి, పాశర్లపూడిలంక గ్రామాల్లో మూడు గృహాలను సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఒక్కో గృహం నిర్మాణానికి రూ.రెండు లక్షలు ఖర్చు చేశామన్నారు. సేవా సంస్థ ద్వారా ఇంత వరకు వరద బాధితులకు నిత్యావసరాలు, భోజనాలు అందించడం, కూరగాయలు, దుప్పట్లు, రగ్గుల పంపిణీ చేశామన్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా కొత్త ఒరవడి సృష్టించామని లక్ష్మణరావు పేర్కొన్నారు. ముందుగా పెదపట్నంలంకలో ప్రశాంత పతకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు నిత్యావసరాలు, దుస్తులు, వంట పాత్రలు అందించారు. కార్యక్రమంలో జిల్లా



పెదపట్నంలంకలో ఇంటిని ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు

అధ్యక్షుడు అడబాల కొండబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు వై.గోవిందరాజు, సర్పంచ్‌లు సుందర నీడి చిన్ని, కొనుకు ప్రేమజ్యోతి, తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బాబులు, తోరం సూర్యభాస్కర్, సేవా సంస్థ ప్రతినిధులు ఎంపీ వర్ధనరావు, కాశిన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రావులమ్మ జాతర

అయినవిల్లి: గ్రామ దేవతగా పూజలందుకుంటున్న రావులమ్మవారికి సోమవారం రాత్రి జాతర మహోత్సవాలు జరిపారు. అమ్మవారికి గ్రామోత్సవం జరిపారు. చిత్ర విచిత్ర వేషధారణలు, గరగ నృత్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కులు చెల్లించారు. మంగళవారం తీర్థం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

మామిడికుదురు: ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా మండలంలోని రెండు పీహెచ్‌సీలో 38 మంది గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు చేశారు. నగరం పీహెచ్‌సీలో వైద్యాధికారి కె.స్వర్ణలత ఆధ్వర్యంలో 19 మందికి, లూటుకుర్రు పీహెచ్‌సీలో వైద్యాధికారి స్పందన ఆధ్వర్యంలో 19 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారికి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీగా గుర్తించిన వారికి ప్రత్యేక జాగ్రత్తలు సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఉద్యోగులు, ఏఎంఎన్‌లు, ఆశ కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంబాజీపేట: గర్భిణులు మూడో నెల నుంచి తొమ్మిదో నెల వరకూ ఆరోగ్య సూత్రాలతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనతను అధిగమిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి ఏఎల్ శాంతి అన్నారు. ముక్కామల పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్‌ను సోమవారం నిర్వహించారు. గర్భిణులను పరీక్షించి ఐరన్ మాత్రలు, సిరప్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌వీ ఎస్ఎంపీ శాంతకుమారి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు పాల్గొన్నారు.

పి.గన్నవరం: స్థానిక సీహెచ్‌సీలో సోమవారం గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ జీవీ సురేష్, వైద్యాధికారులు అన్నాజీరావు, ప్రత్యూషలు 30 మంది గర్భిణులకు వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేశారు. వై.కొత్తపల్లి గ్రామానికి చెందిన వేణి ఫౌండేషన్ చైర్మన్ నల్లా గంగా ఈశ్వరరావు, సభ్యులు ఫణికుమార్, హరిత, తిక్కిరెడ్డి లక్ష్మీభవానీల ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారునాయుడు, నాయకులు నల్లా పెదకాపు తదితరులు పాల్గొన్నారు. అలాగే నాగుల్లంక పీహెచ్‌సీలో వైద్యాధికారిణి వై.శ్రీవల్లి ఆధ్వర్యంలో 42 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. పాలకొల్లు బోళ్ల వీరాస్వామి సత్రం ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు.

ఆలమూరు: కేంద్ర ప్రభుత్వ పీఎంఎంఎస్ఏ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చొప్పెల్ల, పెదపళ్ల, ఆలమూరు వైద్యాధికారులు ఎం.సుమలత, పి.భవానీశంకర్ అన్నారు. ఈ పథకంలో భాగంగా సోమవారం సుమారు 132 మంది బాలింతలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.

స్పందనకు అర్జీలు

కొత్తపేట: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందనకు ఆర్‌డీఓ ఎం ముక్కంటి ప్రత్యేకంగా హాజరై అర్జీలు స్వీకరించారు. ఈ స్పందనకు కొత్తపేట, రావులపాలెం, అయినవిల్లి మండలాల నుంచి ఆర్‌డీఓ పరిధిలో పరిష్కరించవలసిన మూడు అర్జీలు వచ్చాయి. అర్జీల సత్వర పరిష్కారంపై జిల్లా కేంద్రం అమలాపురంలో కలెక్టర్ స్పందన నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. స్పందనకు అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆర్‌డీఓ ముక్కంటి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ ఈ.మహేశ్వరరావు, తహసీల్దార్ జీడీ కిషోర్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.పద్మ, ఎంఎస్ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ టి.మంగతాయారు, ఎంపీడీఓ ఐ.రత్నంరాజు తెలిపారు. గంగలకుర్రు అగ్రహారంలో ఇళ్ల పట్టా ఇప్పించాలని, వక్కలంకలో భూమి రీ సర్వే చేయాలని దరఖాస్తుల వచ్చాయన్నారు. మండలంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగనన్నతోనే సమర్థవంతమైన పాలన

అయినవిల్లి/అంబాజీపేట/కొత్తపేట/మలికిపురం/మామిడికుదురు/సఖినేటిపల్లి/రాజోలు: ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. మండలంలోని మాగాంలో ఇజ్రాయిలు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్ విజయం సాధిరస్తారన్నారు. కార్యక్రమంలో కాశి వీవీ సత్యనారాయణమూర్తి, వేటుకూరి సుబ్బరాజు, తాటిపాక జోష్‌కుమార్, కొడమంచిలి పల్లయ్య, నవుండ్రు సుబ్బారావు తదితరులు ఉన్నారు. అంబాజీపేట మండలంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి పి.కె.రావు అన్నారు. కె.పెదపూడిలో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నెరవేరని 600 హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ప్రతి కుటుంబానికి రూ.50 వేల నుంచి 5 లక్షలు వరకు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు గురించి వివరించి వారి అనుమతితో స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, బీరరావులు, కుడుపూడి శ్రీనివాస్, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఉండుర్తి ఆనందబాబు పాల్గొన్నారు.

కొత్తపేట మండలంలో రాష్ట్ర పార్టీ నాయకుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ ఎం.గంగాధరరావు, జెడ్పీటీసీ రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.వీరభద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ అమలు చేస్తున్న సీఎం జగన్‌పై



మాగాంలో జగనన్నే మాభవిష్యత్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిలు తదితరులు

అపార నమ్మకం ఏర్పడిందని అన్నారు. గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్'లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులతో కలసి పర్యటించారు. బిళ్లకుర్రు, మోడేకుర్రు, అవిడి, ఖండ్రిగ, మందపల్లి, గంటి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నెల్లి లక్ష్మీపతిరావు, కుడుపూడి రామలక్ష్మి, రెడ్డి చంటి, దూనబోయిన నవదీప, సాదు వెంకటలక్ష్మి, సాగి బంగార్రాజు ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.



అప్పనపల్లిలో జగనన్నే మా భవిష్యత్తులో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



మోడేకుర్రులో జగనన్నే మా భవిష్యత్‌లో జెడ్పీటీసీ రమాదేవి, సర్పంచ్ రామలక్ష్మి

మలికిపురం మండలంలో డీసీఎంఎస్ డైరెక్టర్ అడబాల వీర బ్రహ్మాజీ మాట్లాడుతూ మరలా కాబోయే సీఎం జగనేనని అన్నారు. తూర్పుపాలెంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనపై ప్రజలు పూర్తి సంతోషంగా, సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. ఎంపీటీసీ ఒగ్గు వెంకట సుబ్బారావు, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు ఆనందం రాంబాబు, సీసీఎఫ్ సొసైటీ అధ్యక్షుడు నల్లి సత్యం, గంటా ప్రభాకర్, బత్తుల సంజీవరావు, పార్టీ సచివాలయ కన్వీనర్లు వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. అలాగే లక్కవరంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొడవటి



వీవీమెరకలో జగనన్నే మాభవిష్యత్‌లో పాల్గొన్న సర్పంచ్ రత్నకుమారి



కె.పెదపూడిలో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

దొరబాబు ఆధ్వర్యాన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. మామిడికుదురు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరంగా మారాయని అప్పనపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పిచ్చుక చిన్న పేర్కొన్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు'లో భాగంగా అప్పనపల్లి, మామిడికుదురు, ఆదుర్రు, బి.దొడ్డవరం, పెదపట్నంలంక తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ఎంపీటీసీలు గెడ్డం మహాలక్ష్మమ్మ, నయినాల సీతామహలక్ష్మి, జక్కంపూడి వాసు, గెడ్డం వెంకటేశ్వరరావు,



రాజోలులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



తూర్పుపాలెంలో ప్రజలతో మాట్లాడుతున్న అడబాల వీర బ్రహ్మాజీరావు

కుసుమ శ్రీధర్, తులా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సఖినేటిపల్లి మండలంలోని ఉయ్యూరువారి మెరకలో సోమవారం సర్పంచ్ ఓగూరి రత్నకుమారి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి వెళ్లి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఉపసర్పంచ్ చెంపాటి రామకృష్ణంరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కారుపర్తి నాగేశ్వరరావు, ఓగూరి బాబులు, చింతా సుధాకర్‌రావు, ఇంజేటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాజోలు మండలంలో చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి గ్రామాల్లో అపూర్వ స్పందన లభిస్తుంది. సోమవారం రాజోలు, తాటిపాక, పొదలాడ, సోంపల్లి, కాట్రేనిపాడు, బి.సావరం తదితర గ్రామాల్లో పార్టీ గృహసారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తాటిపాకలో ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, రాష్ట్ర సూర్యబలిజ డైరెక్టర్ ఎస్తేరు రాణి, మాజీ ఎంపీటీసీ మెడబల రాజ్‌కుమార్ తదితర నాయకులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోంపల్లిలో మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ బొమ్మిడి నాగలక్ష్మి, రాజోలులో సర్పంచ్ రేవు జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత పాల్గొన్నారు.